19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 22 మే 2025 పేజీలు : 8

# బాధితులకు మెరుగైన సేవలందించాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

◆రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన స్టేషన్ హౌజ్ ఆఫీసర్లకు అభినందన

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** ప్రజలకు, బాధితులకు మరిన్ని మెరుగైన సేవలందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. రాష్ట్రస్థాయిలో క్యూఆర్ కోడ్, సిఎఫ్సి పోలీస్ సేవలపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాల ఆధారంగా రాష్ట్రస్థాయిలో మొదటి 10 పోలీస్ స్టేషన్లను ఎంపిక చేయగా, జగిత్యాల జిల్లా మేడిపల్లి రెండవ స్థానం, ఇబ్రహీంపట్నం ఆరవస్థానంలో నిలిచాయి. బుధవారం హైద్రాబాద్లో జరిగిన కార్యక్రమంలో మేడిపల్లి ఎస్ఐ శ్యామ్రాజ్. ఇబ్రహీంపట్నం



ఎస్ఐ అనిల్ లు డిజిపి డా.జితేందర్ చేతుల ప్రశంసపత్రాలు, నగదు రివార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పని చేస్తున్న ఇద్దరు అధికారులు తమ కృషి, నిష్ట, సమర్ధతతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకవచ్చారని, వారు ప్రశంసాపత్రాలు అందుకోవడం అభినందనీయమన్నారు.

# ప్రజాజీవితాన్ని ఓ పోరాటంగా భావిస్తా

◆పార్టీకి విధేయున్ని కాబట్టే 14 సార్లు బిఫామ్ అందుకున్నా

◆పదేళ్లు అధికారంలో ఉండి జగిత్యాలకు సంజయ్ చేసిందేమిటి

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** నా ప్రజాజీవితాన్ని ఓ పోరాటంగా భావిస్తానని, పార్టీకి విధేయున్ని కాబట్టి 14 సార్లు బిఫామ్ అందు కున్నానని, పదేళ్లు అధికారంలో ఉండి జగిత్యాలకు ఎమ్మెల్యే సంజయ్ చేసిందేమిటని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితం నల్లేరుపై నడక లాంటిది కాదని, తాను సంజయ్ కుమార్ అంత అదృష్టవంతున్ని కాదని, పోరాట స్ఫూర్తితో గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజాజీవితంలో కొనసాగు తున్నానన్నారు. ఇటీవలే తాను బిసి రిజర్వేషన్లపై మాట్లాడటానికి గాంధీభవన్లో ప్రెస్మీట్ ఏర్పాటు చేస్తే అక్కడ కొందరు విలేకరులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమారి ఏ పార్టీ అని అడగడంతో తాను స్పీకలను ఈ విషయాన్ని అడగాలని వ్యాఖ్యనిస్తే జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ తాను అసహనం,ఆవేశంతో మాట్లాడు తున్నానని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఉన్నదని ఉన్నట్లు మాట్లాడితే ఎమ్మెల్యే సంజయ్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారని, గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా ఏం చేశాడని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పదేపదే 4520 డబుల్ బెడ్రూం ఇండ్ల గురించి మాట్లాడుతున్నారని ,ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైద్రాబాద్ తర్వాత జగిత్యాలలో ఇండ్ల నిర్మాణానికి స్థల సేకరణ చేసి 4 వేల ఇండ్లను మంజూరు చేయించానని గుర్తు చేశారు. 2014లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నాటి ఎంపి కవిత జగిత్యాల తమ ఎమ్మెల్యే సంజయ్ అని సంబోధించారని, 2018లో డా.సంజయ్ ను నాటి ఎంపి కవిత కాలుకు బలపం కట్టుకొని గ్రామగ్రామాన తిరిగి గెలిపించారన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నాయకత్వంలో తాను కాంగ్రెస్లో చేరి 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నానని చెప్పడం తనకు గర్వంగా ఉందన్నారు. 2014లో ఉత్తర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో ఒకరు బిఆర్ఎస్లో చేరగా, తాను ఒక్కడినే ప్రతిపక్షసభ్యునిగా నిత్యం ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తానన్నారు. తాను అత్యధిక సార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా బిఫామ్ పొందడం కాంగ్రెస్ పార్టీతో తనకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందన్నారు .2019లో పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ నియంతృత్వ పోకడలపై తాను శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించానన్నారు. బిసిలకు రాజ్యాంగ బద్దంగా దక్కాల్సిన అధికారం ఉన్నత వర్గాలకు కట్టబెట్టింది ఎవరని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జగిత్యాల మున్సిపల్ చైర్మన్,మండల ప్రజాపరిషత్ అధ్యక్ష స్థానాలను బిసిలకు కట్టబెట్టామన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలో చేరి జగిత్యాల అభివృద్ధికి పార్టీలో చేరానంటే ఏలా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, గాజెంగి నందయ్య, కల్లెపెల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, జున్ను రాజేందర్, మన్సూర్, నేహల్, నక్క జీవన్, భీరం రాజేష్, గుండ మధు లైశెట్టి విజయ్, బండారి మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13 మంది పేకాట రాయుల అరెస్ట్

చురకలు విలేఖరి,కరీంనగర్, మే 21 : శుభం ప్రకాష్ ఏఎస్పీ కరీంనగర్ రూరల్ ఆదేశాల తో కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి, కొత్తపెల్లి ఏఎస్ఐ ఏం పోచయ్య, సిబ్బంది యుక్తంగా రేకుర్తిలోని ఒక ఇంటిలో గేమింగ్ ఆడుతున్నారని సమాచారం మేరకు ఇంటిని తనిఖీ చేయగా అందులో 13 మంది వ్యక్తులు డబ్బులను బెట్టింగా పెట్టి మూడు పత్తాలు ఆడుతుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 365,760/- రూపాయలను మరియు



14 సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేశారు. ముత్యాల తిరుపతి, సల్లూరి నర్సయ్య,



గోనె సాగర్ రావు, తాళ్లపల్లి తిరుపతి, కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, రెక్కుల శ్రీనివాస్, నందలి అన్వేష్, వాళ్ల కిషోర్ కుమార్,వావిలాల వేణుగోపాల ప్రసాద్,కొండపాక శ్రీధర్, కొండ దేవయ్య, ముసక ఉపేందర్, బొట్టు రవీందర్ వీరికి నోటీసులు సర్వ్ చేసి తదుపరి చర్య గురించి కోర్టులో చార్జి షిట్ దాఖలు చేయనున్నట్లు కరీంనగర్ రూరల్ సిఐ ఏ, నిరంజన్ రెడ్డి తెలిపారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి

◆నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

◆కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్, మే 21 :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని కొనుగోలులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సంబధిత అధికారులకు సూచించారు.బుధవారం మెట్ పల్లి మండల బండలింగాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ జరిపారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలను గురించి రైతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అందుబాటులో తార్పలిన్ కవర్లు ఉంచాలని కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే మిల్లులకు పంపించాలని సంబధిత అధికారులకు ఆదేశించారు. రవాణా నిమిత్తం లారీల కొరత లేదని కొనుగోలు సజావుగా సాగుతున్నయని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం

2లో

## ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలి



**చురకలు విలేకరి, రాయికల్, మే 21 :** ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం తూకం కాక,అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా తూకం వేయాలని బారాస మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడతారని త్వరితగతిన కొనుగోలు చేపట్టాలని బుధవారం బారాస ఆధ్వర్యంలో ఇంచార్జ్ తాహసిల్దార్ గణేష్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కో–ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షులుచాంద్ పాషా,మాజీ సర్పంచ్ నీరటి శ్రీను, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, నాయకులు పెంద్రం శ్రీనివాస్, లింగం గౌడ్, శివనీతి గంగారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గేదెలు మృతి



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 21 :** బీర్పూర్ మండలంలోని సిరిపూరం గ్రామానికి చెందిన పర్స నర్సయ్య, సామాల శ్రీనివాస్ అనే రైతులకు చెందిన రెండు గేదెలు బుధవారం విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి. వారు తెలిపిన వివరాల ప్రకారం మేత మేయడానికి వెళ్లిన గేదెలు గ్రామ శివారులో తెగిపడిన ఉన్న విద్యుత్ తీగ తగలడంతో మృతి చెందాయని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందేలా చూస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.

## రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 21 :** బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడిపై జీలుగు విత్తనాలను బుధవారం పిఎసిఎస్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు, జిల్లా వ్యవసాయాధికారి వి.భాస్కర్తో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడిపై అందిస్తున్న జీలుగువిత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని, బీర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ తిరుపతినాయక్,ఏఈవోలుశిరీష,వినోద్,పిఏసిఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## కేసిఆర్‌కు నోటీసులు ఇవ్వడం కక్ష సాధింపు చర్య



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** మాజీ సీఎం కేసిఆర్ కు నోటీసులు ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసిఆర్దన్నారు. తెలంగాణ ప్రజలు, రైతాంగానికి నీళ్లు అందించాలనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, కేసిఆర్, బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ మాజీ సీఎం కేసిఆర్ కు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు చర్య అని, ఎన్ని నోటీసులు ఇచ్చిన ఎదుర్కొంటామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- విద్యార్థుల నమోదు పెంచాలి
- నాణ్యమైన విద్యను అందించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 21 :** ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు .పాఠశాల విద్యను బలోపేతం చేయడంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం కొత్తపెల్లిలోని సెయింట్ జార్జ్ పాఠశాలలో నిర్వహిస్తున్నారు.బుధవారం ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు విద్య నేర్పడంతో పాటు విభిన్నమైన కొత్త అంశాలను వారు కూడా నేర్చుకోవడం ముఖ్యమని అన్నారు. ప్రభుత్వం ఎన్నో నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలో అనేక సదుపాయాలను కల్పిస్తున్నదని, తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించే విధంగా చూడాలని అన్నారు.జిల్లా యంత్రాంగం తరపున ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల దశ విద్యార్థులకు పునాది వంటిదని, విభిన్న నైపుణ్య మెళకువలతో ఉపాధ్యాయులు వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. అప్పుడే వారు భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు.పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ట్రైనింగ్ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని,సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.గురువులు విద్యార్థులకు సంరక్షకులని,వారిని సన్మార్గంలో నడిపించాలని అన్నారు. సేవా దృక్పథంతో కూడిన ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని తెలిపారు. ప్రైవేటు ప్రభుత్వ ఒప్పందంలో భాగంగా సెయింట్ జార్జ్ పాఠశాలలో సుమారు 60 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బాస్కెట్ బాల్, స్విమ్మింగ్ బుక్ రీడింగ్ లలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ ఫాతిమారెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట, మే 21 :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజులు లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లబ్దిదారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ ఎల్లారెడ్డి పేట మండలం లో రెండో విడత క్రింద 643 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో రెండో విడత కింద 643 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న 23 గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్దిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ సాబేరా బేగం,సింగిల్ విండో చైర్మెన్ గుండారపు కృష్ణా రెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, బ్లాక్ కాంగ్రెస్ పట్టే అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ పాల్గొని ప్రసంగించారు , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహేబ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో సత్తయ్య, తాసిల్దార్ సుజాత,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి



**మొదటి పేజీ తరువాయి...**17 తేమ శాతం రాగానే కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు .అనంతరం ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత,హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఇందులో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్,డీఎస్ఓ మనోజ్ కుమార్,తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహసిల్దార్ రాజ్ మమ్మద్, ఆర్ఐ ఉమేష్,ఏఓ దీపిక సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాటా షోరూంను సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** జిల్లా కేంద్రంలోని ప్రాముఖ వ్యాణిజ్య కూడలిలోని ఎల్ జి రాం లాడ్జ్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన “బాట” షోరూంను నిర్వాహకులు బుధవారం విక్రయాలను లాంఛనంగా ప్రారంభించగా, ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి “బాటా” షోరూంను సందర్శించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకుల్లో ఒకరైన కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సోదరుడు ఎల్. శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి వెంట జగిత్యాల రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను రాజేందర్, కాంగ్రెస్ నాయకులు చంద రాధకిషన్, రఘువీర్ గౌడ్ బాటా షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్ట పైరుకు దిట్ట ....!

**-రైతులు వ్యవసాయ క్షేత్రాలలో పచ్చిరొట్ట వేయ్యాలి**

**-రైతులకు అందుబాటులో పచ్చి రొట్ట విత్తనాలు**

**-అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (21) :** వ్యవసాయంలో అధిక దిగుబడి కోసం రైతులు ప్రస్తుతం ఎక్కువగా రసాయన ఎరువుల మీదే ఆధారపడుతున్నారు. సేంద్రియ ఎరువులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనివల్ల పంట దిగుబడులు పెరగక పోగా భూమిలో పోషకాల సమతుల్యత దెబ్బతిని భూములు నిస్సారంగా మారుతున్నాయి. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే సేంద్రియ ఎరువులను కూడా వ్యవసాయంలో భాగం చేసుకోవాలని, సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు, వర్మి కంపోస్టు లభ్యత తగ్గుతున్న తరుణంలో.. రైతులు పచ్చిరొట్ట పైర్ల సాగుపై మొగ్గు చూపాలని వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్ సూచించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్,తిమ్మపుర్ తండ, యామపుర్,ఫకిర్ కోండాపుర్, వేముల కుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండీ, కోమటీకోండపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్,ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో రైతులు వరి పంట వేసే ముందు రైతులు ఈ పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయలని గ్రామలలో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నరు. పచ్చి రొట్ట పైర్ల కారణంగా భూమి భౌతిక రసాయన జీవ లక్షణాలు వృద్ధి చెందుతాయి. తక్కువ ఖర్చుతో నేలకు సేంద్రియ పదార్థాన్ని ఎక్కువ మోతాదులో అందించే అవకాశం కలుగుతుంది. నీటిని,పోషకాలను నిలుపుకునే సామర్థ్యం నేలకు పెరుగుతుంది. నేల గుల్ల భారీ, గాలి ప్రసరణ పెరగటంతో పాటు మురుగునీటి వ్యవస్థ మెరుగుపడుతుందని సుచించారు.

**వివిధ రకాల పచ్చి రొట్ట పైర్లు....**

జనుము: దీనిని అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. ఇది పచ్చిరొట్టగానే కాకుండా పశుగ్రాసంగా కూడా ఉపయోగపడుతుంది. ఎకరాకు 12-15 కిలోల విత్తనం చల్లుకోవాలి. ఎకరాకు సుమారు 4 నుంచి 6 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది.

**పిల్లిపెసర:** అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. చౌడు భూములు సాగు అనుకూలం కాదు. పశుగ్రాసంగా ఉపయోగపడుతుంది. ఎకరానికి 6-8 కిలోలవిత్తనం చల్లుకుంటే సరిపోతుంది.

ఒక టన్ను పచ్చి రొట్టెలో సుమారు ఏడు కిలోల నత్రజని,ఒక కిలో భాస్వరం,5-6 కిలోల పొటాష్ ఉంటాయి.

**పెసర:** తొలకరి వర్షాలకు విత్తనం చల్లుకొని కాయలు కోసిన తర్వాత మిగిలిన రొట్టను భూమిలో కలియ దున్నుకోవచ్చు. ఇది పశుగ్రాసంగా కూడా ఉపయోగపడుతుంది.

**జీలుగ:** చౌడు భూములు, వరి పండించే భూములు అనుకూలం. తేలికపాటి ఇసుక నేలల్లో కూడా సాగు చేయవచ్చు. వేరు బుడిపెలు ఎక్కువగా ఉండి నత్రజని స్థిరంగా ఉండేలా చేస్తుంది. ఎకరాకు 12-15 కిలోలు విత్తనం అవసరం. దీనిని పూత దశలో కలియ దున్నడం వల్ల ఎకరానికి 8 నుంచి 10 టన్నుల పచ్చి రొట్టె లభిస్తుంది.

**అలసంద:** పచ్చి రొట్ట ఎరువుగా, పశువుల మేతగా వాడవచ్చు. ఎకరానికి 10-12 కిలోల విత్తనం అవసరం. నీటి ఎద్దడిని తట్టుకుంటుంది. ఒక టన్ను పచ్చి రొట్టెలో సుమారు ఏడు కిలోల నత్రజని, ఒక కిలో భాస్వరం, 5-6 కిలోల పొటాష్ ఉంటాయి.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి...**

పచ్చి రొట్ట పైర్లను నేలలో దున్నేటప్పుడు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పచ్చిరొట్ట పైరు కాలం 60 నుంచి 70 రోజులు ఉంటుంది. అందుకే రైతులు వరి పంట వేసుకోవడానికి కనీసం 60 రోజుల సమయం ఉన్నప్పుడు పచ్చిరొట్ట పైర్లను సాగు చేసుకోవాలి. 45 నుంచి 50 రోజులకు పూత దశలో ఉన్నప్పుడు పచ్చిరొట్ట పైరును కలియదున్ని 10 నుంచి 15 రోజులపాటు నేలలో కుళ్లనిస్తే సేంద్రియ పదార్థంగా మారి పోషకాలు తర్వాతి పంటకు అందుబాటులోకి వస్తాయి. దీని వల్ల భూసారం పెరుగుతుంది. అలాగే పంటలకు ఉపయోగించే రసాయన ఎరువుల వాడకం 25% వరకు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించవచ్చు.

**రైతులు పచ్చిరొట్ట తో ప్రయోజనాలు గుర్తించాలి**



**అకు రాజ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి**

రైతుల అవసరం మేరకు పచ్చి రొట్ట ఎరువులను తెప్పించడం జరుగుతుంది .రసాయనిక ఎరువుల వినియోగం రైతులు తగ్గించాలి. తమకు పంట దిగుబడి కోసం సమావేశం నిర్వహిస్తున్నం రైతులు పాల్గోవాలి. పచ్చిరోట్ట ప్రయోజనాలు తెలుసుకోవాలి.

**భూసారాన్ని పెంపొందించుకోవాలి**



**రవళిక మండల వ్యవసాయ విస్తరణ అధికారి**

పచ్చిరొట్ట ఎరువులని వాడి భూసారం పెరగడమే కాక, నేలలో పోషకాల లభ్యత పెరిగి అధిక దిగుబడులను సాధించవచ్చు రైతులు గమనించాలి.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో బుధవారం అలిశెట్టి రాజరెడ్డి- లక్ష్మి దంపతుల కుమారుడి వివాహ వేడుకకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్ని నుతన వదువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి,సహకారసంఘం చైర్మన్ బద్దం గోఫి,భిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి, నేమురి సత్యనారాయణ,జెడి సుమన్,గుడ రాంరెడ్డి,అలిశెట్టి మెహన్,రెబ్బటి రాజేంధర్ ,జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎస్‌హెచ్‌ఓగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (21) :** తెలంగాణ రాష్ట్రంలో 10 పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లుగా ఎంపిక కాగ అందులో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్ సి హెచ్ ఓ గా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఎంపికయ్యారు. క్యూఆర్ కోడ్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ఉత్తమ ప్రతిభ కనబరచగా ఈ ఎంపిక జరిగినట్లు ఎస్ ఐ తెలిపారు. తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా బుధవారం ఎస్ ఐ అనిల్ బెస్ట్ ఎస్ హెచ్ ఓ గా అవార్డును, క్యాష్ రివార్డును డిజిపి చేతుల మీదుగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో అందుకున్నారు. ఎస్ ఐ అనిల్ ను పలువురు అభినందించారు.

# రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలకు హాజరు కావాలి

**-ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ సాంబారి చంద్రశేఖర్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (21) :** రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ సాంబారి చంద్రశేఖర్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిధిలో గ్రామాల యువకులు రాజీవ్ యువ వికాసం పథకం 2024-25 సవత్సరం నకు గాను కేటాయించబడిన బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు 22 నుండి 27 వరకు ఉదయం 10 గంటల నుండి తెలిపిన తేదీల ప్రకారం కార్పోరేషన్ వారిగా ఇబ్రహింపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయబడునని ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. ఎస్టి కార్పోరేషన్, ఈబిసి, మైనారిటీ, మరియు క్రిస్టియన్ మైనారిటీ,ఎస్ సి కార్పోరేషన్ ఇంటర్వ్యూ తేది 22,23,బిసి కార్పోరేషన్ 24,27 తెదిలలో ఇంటర్వ్యూలు జరుగనని లబ్దిదారులు ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, కుల ధృవీకరణ పత్రము,ఆదాయ ధృవీకరణ పత్రము,బ్యాంక్ ఖాతా,రెండు ఫోటోలు,పాన్ కార్డ్ తో మండల పరిషత్ కార్యలయం కు హజరు కావలని ఎంపిడిఓ సాంబారి చంద్రశేఖర్ సూచించారు.



# ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 21 :** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆలయ మాజీ చైర్మన్, ధర్మపురి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఇందరపు రామన్న బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. గోదావరి నదిలో ఉన్న బావి ద్వారా నీటిని గోదావరి నుండి పైపుల ద్వారా దేవాలయం ముందు ఉన్న సంపులోని తెచ్చి, అనీటిని పైన ఉన్న సింటిక్స్ ద్వారా దేవాలయానికి వచ్చే భక్తులకు అందించడం జరుగుతున్నది. ఆవిధంగా వచ్చేనీరు భక్తులు గోదావరిలో స్నానాలు ఆచరించి, బట్టలు ఉతకగాం కలుషీతమైన నీరు. ఏవిధమైన ఫిల్టరైజేషన్లేని ఈ నీటిద్వారా భక్తులకు ఏవిధంగానైనా అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వెంటనే ఈ విధమైన నీటి సరఫరాను నిలుపుదల చేయవలని, గత కొన్నిరోజులుగా దేవస్థానం ముందు యాచకులు, స్థానికేతరులు దేవస్థానానికి వచ్చే భక్తులకు నుదుట నామాలు పెడితు తలా పదిరూపాయలు వసూలు చేయడం జరుగుతుందని, ఇలాంటి సంప్రదాయం ఇదివరకెన్నడూ లేదని, దీంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతినిత్యం



దేవాలయానికి వేలాదిగా వస్తూ ఉంటారు. కేవలం ఉత్సవాల సందర్భంగా కాకుండా ఎండకు ఇబ్బందులు లేకుండా మిగతా రోజుల్లో కుండా టెంట్లు, సీలింగులు, చువపందిళ్ళునీ ఏర్పాటు చేసి, భక్తులకు అనుకూలమైన వాతాపరణాన్ని, సౌర్యాలనుకల్పించాలని,శివాలయంలో ఉన్న సోలార్ ఫనిషంగ్ సిస్టమ్ కొద్దిరోజులుగా పనిచేయక శివాలయంలో కోతుల బెడద ఎక్కువ ఉందని, రిపేరు చేయించాలని కోరారు. దేవాలయం ముందే భక్తులు తమ వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల స్థానిక ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు ఎదురతున్నాయని, వీటిని నియంత్రించడానికి ఆలయానికి సంబంధించిన ఇద్దరు సక్యూరిటీ సిబ్బంది, ఇద్దరు గార్డ్స్ ఉండి కూడా ప్రయోజనం లేకుండా పోతుందని సమస్యలు పరిష్కరించాలని రామన్న కోరారు.

# అభివృద్ధి ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ధ్యేయం

**-సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీలో ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటిసి, కాంగ్రెస్ నాయకురాలు జంగిలి సునీత దేవి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (21) :** అభివృద్ధి ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ద్వేయమని జగిత్యాల జిల్లా మాజీజడ్పీటిసి, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకురాలు జంగిలి సునీత దేవి అన్నారు.బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్టు లో ప్రజా ప్రభుత్వ రథసారధి సీఎం రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మద్దతుతో మంజూరు చేయించిన రుపాయలు ఒక లక్ష నాలుగు వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారు గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుసరపు రాజేశ్వర్ తనయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, స్థాయికి మించి ఖర్చు అవడంతో బుసరపు సాయి ప్రసాద్‌కి అండగా జంగిలి సునీత దేవి సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించి అందించారు. ఈసందర్భంగా జంగిలి సునీతదేవి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా పాలనలో నవతెలంగాణ పున:నిర్మాణం జరుగుతోందని,అన్నివర్గాల ప్రజల సంక్షేమం ,అన్ని రంగాల్లో తెలంగాణ ముందుకు ధూసుకు పోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చెక్కు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వానికి,మా కష్టాన్ని తమ కష్టంగా భావించి,చొరవ తీసుకుని చెక్కు మంజూరు చేయించిన జంగిలి సునీత దేవి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పుప్పాల నాగేష్,మార్కెట్ డైరెక్టర్ భూక్య రాజేంధర్ నాయక్, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, దేశెట్టిజీవన్ , అశోక్ గంగాధర్, రాజు, లింగారెడ్డి, గంగా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 21 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం బీర్పాని గ్రామానికి చెందిన చుంచు రజితకు సీఎం సహాయనిధి నుండి రూ.4లక్షల చెక్కు మంజూరు కాగా బుధవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లబ్దిదారురాలికి అందించారు.చెక్కు మంజూరుకు కృషి చేసి విప్ అడ్లూరికి లబ్దిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 21 :** మెట్ పల్లి టియూడబ్ల్యుజె హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా లక్కం మల్లేష్ యాదవ్ ఇటీవలే ఎన్నిక కాగా, బుధవారం స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో మల్లేష్ యాదవన్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోరోజు వెంకటేష్, వంగల మహేంద్రచారి, ఇల్లెందుల ఉదయ కుమార్, అకోజు శ్రీధర్, బెజ్జారపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో ఇద్దరు నిందితులకు జీవితఖైదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన ఘటికా చిన్నయ్య తన పొలం వద్ద విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. మృతుని భార్య తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా అదే గ్రామానికి చెందిన ఘటిక తిరుపతి, సుధాకర్ లు చిన్నయ్యతో ఉన్న పాతకక్షల నేపథ్యంలో చిన్నయ్యను చంపాలనే ఉద్దేశ్యంతో విద్యుత్ తీగలు అమర్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిని కోర్టు హాజరు పర్చగా, కేసును విచారించిన న్యాయమూర్తి నారాయణ నిందితులైన ఘటికె తిరుపతి, చెట్ల సుధాకర్లకు జీవితఖైదు, రూ.12వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన ఏపిపి మల్లేషం, సీఐలు కోటేశ్వర్, రమణమూర్తి, విచారణాధికారులు ఎస్ఐలు శ్రీకాంత్,కిరణ్ కుమార్, సిబ్బంది శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## నవభారత నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ



**-రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 21 :** నవభారత నిర్మాణ సృష్టికర్త మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని, 21 ఏళ్లకు ఉన్న ఓటుహక్కును 18 ఏళ్లకు కుందించి దేశ యువతకు ఓటుహక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదే అన్నారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి మరువలేనిద న్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, కల్లె పెల్లి దుర్గయ్య, నక్క జీవన్, గుండా మధు, భీరం రాజేష్, నేహల్, అతాజిల్లా, నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 21 :** రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా స్వయం ఉపాధి అవకాశాలకై వ్యక్తిగత రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునాన్ని మెట్ పల్లి ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బ్యాంకు అనుసంధానంతో స్వయం ఉపాధి నిమిత్తం వ్యక్తిగత రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల23 నుండి 28 వరకు ఉదయం 10 గంటల నుండి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు 23వ తేదీన ఎస్టి,ఈబిసి, మైనారిటి,క్రిస్టియన్ వారికి 24న ఎస్సి కార్పొరేషన్ వారికి 26 నుంచి 28 వరకు బిసి కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని లబ్దిదారులు ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆధార్,పాన్,రేషన్ కార్డ్,కుల ఆదాయ ధృవీకరణ పత్రం,బ్యాంక్ ఖాతా,రెండు ఫోటోలతో మండల పరిషత్ కార్యాలయంలో హాజరుకావలని తెలిపారు.

## ఇంచార్జి తహసీల్దార్ ప్రసాద్‌కు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఇంచార్జీ తహశీల్దార్ ప్రసాద్ ను బుధవారం డివిజన్ సర్వేయర్ దేవరావు తహసీల్ కార్యలయం శాలువ పులామాలతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది మంగ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం...తడిసిన వరిధాన్యం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (21) :** జగిత్యాల ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రాపుర్ ,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో బుధవారం తెలవారు జామున భారివర్షం కురిసింది. దింతో కోనుగోలు కేంద్ర లలో ఉన్న రైతుల వరిదాన్యం, తుకం వేసిన సంచులు వర్షం తో నాని పోయాయి.రైతులు తిర్వ ఇబ్బంది పడి దాన్యం రక్షణ కోసం ఇబ్బంది పడ్డారు. అప్పటికే పలువురి దాన్యం వర్షంతో కోట్టుకుపోయింది. కోనుగోల్లు వేగవంతం చెయ్యలని,కోనుగోలు చేసిన వాటిని వెంటనే లోడింగ్ చెయ్యలని రైతులు నిర్వహకులను కోరుతున్నారు.

## మహేష్‌గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 22 :** హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ సేల్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి,వెంకట గిరి తదితరులు ఉన్నారు.

## గుడుంబా తయారీ యూనిట్ పై దాడి



**చురకులు ప్రతినిధి,మెట్ పల్లి , మే 21 :** విశ్వసనీయ సమాచారం మేరకు మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మనగర్ శివార్లలో గుడుంబా తయారీ యూనిట్ పై దాడి చేసి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు, దాదాపు 1500 లీటర్ల వాష్ ను ధ్వంసం చేశారు.నిందితులు పారిపోయారు. ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.పిసిలు విశాల్, ప్రణయ్ ఈ దాడిలో పాల్గొన్నారు.

# దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధే

**-దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం కాంగ్రెస్సే**
**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**
**-ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 21 :** దేశానికి సాంకేతికతను తీసుకు వచ్చింది రాజీవ్ గాంధీనేనని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు,దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని ఆయన అన్నారు.దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలే మని కొనియాడారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని అన్నారు,రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వెనకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.భారతదేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం కాంగ్రెస్సే నని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి నేవూరి రవీందర్ రెడ్డి,గుర్రపు రాములు, పాతూరి భూపాల్ రెడ్డి, బండారి బాల్రెడ్డి, రొడ్డ రాంచందర్, మద్దుల పద్మారెడ్డి,నంది కిషన్,సూడిది రాజేందర్ మండే శ్రీనివాస్ యాదవ్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, బాలరాజు రమేష్ గౌడ్, ఉప్పుల రవి ధేవేంధర్ వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనాలి

**-బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి పిలుపు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 21 :** ప్రతి ఏడాది కరినగర్ నడిబొడ్డున నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర ఈసారి మరో శకానికి నాంది పలికేలా ఉండాలంటే హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు గడప గడప నుండి లక్షలాదిగా తరలివచ్చి ఈ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేసి "పహల్గాం మృతులకు అంకితం" చేసే విధంగా ఉండాలంటే ప్రతి హిందువు స్వచ్ఛం దంగా ఈ హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే ఈ హిందూ ఏక్తా యాత్ర తేదీ 22 మే 2025 గురువారం రోజున సాయంత్రం 4:00 గంటలకు కరినగర్ లోని వైశ్యభవన్ నుండి ప్రారంభమవు తుందని,ఈ యాత్రకు ముఖ్య అతిథిగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి, అఖిల భారత సాంస్కృతిక కళా ప్రముఖ్ శ్రీ అప్పాల ప్రసాద్ జీ పాల్గొంటున్నారని, ఈ యాత్ర వైశ్యభవన్ నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, గంజ్, కమాన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, బస్టాండ్, సిపి ఆఫీస్, కలెక్టర్ క్యాంపు ఆఫీస్, మదీన కాంప్లెక్స్ నుండి తిరిగి మళ్లీ వైశ్యభవన్ కు చేరుకుంటుందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ హిందూ ఏక్తా యాత్రకు వేలాదిగా కాకుండా లక్షలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని, ఈ యాత్ర విజయవంతంతో దేశంలో ఉంటూ, దేశానికి వ్యతిరేకంగా, హైందవ ధర్మానికి వ్యతిరేకంగా, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ పాకిస్తాన్ లాంటి ఉగ్రవాద దేశాలకు వంతపాడు తున్న అర్బన్ నక్సల్స్ అనే దేశద్రోహుల కు గుణపాఠం చెప్పే విధంగా ఈ యాత్ర కొనసాగాలంటే ప్రతి హిందువు ప్రతి గడప గడప నుండి తరలిరావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. ముఖ్యం గా ఈ యాత్ర పహల్గాం మృతులకు అంకితం చేసేలా, భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలిపేలా ఉండబోతోందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా ఈ యాత్రలో తప్పకుండా పాల్గొని యాత్రను విజయవంతం చేసే విధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ సీనియర్ నాయకులు,న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 21 :** ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలోని ఏల్ఎఫ్ ఏల్ హెచ్ ఎం ఎస్జీటీ లకు శిక్షణ కార్యక్రమం తేదీ 21.05.2025 నుండి 25.05.2025 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణ హరి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అందరికీ మెరుగైన, నాణ్యమైన విద్య బోధన అందించాలని అలాగే ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వృత్తాంతర శిక్షణకు పూర్తిస్థాయిలో పాల్గొని, పాఠ్యాంశాలకు అనుగుణంగా, తరగతి గదిలో విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా.. తిరుపతి, సతీష్, ప్రశాంత్, రమేష్, పూర్ణచందర్, చిన్న భూమేష్, ప్రవీణ్, శ్రీకాంత్ వ్యవహరించడం జరుగుతుంది. అలాగే మండలంలోని సి ఆర్ పి లు రాజు శ్రీనివాస్ ఉపేందర్ చంద్రయ్య రమేష్ పాల్గొన్నారు.

## బీరన్న పెద్ద పండుగ ఉత్సవాలు ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక మే 21 :** వీణవంక మండల కేంద్రంలో గొల్ల కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప పెద్ద పండుగ ఉత్సవాలు బుధవారం రోజు రంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం మొదటి రోజు బీరన్న పూజారుల వేషధారణ డప్పుచప్పులు నృత్యాలతో గొల్ల కురుమ కులస్తులు మహిళలు భారీ ర్యాలీగా బీరన్న దేవాలయానికి చేరుకున్నారు. బీరన్న దేవాలయంలో పూజల అనంతరం గ్రామంలోని పోచమ్మ మాంకాలమ్మ వెంకటేశ్వర ఆలయం శివాలయం భూలక్ష్మి మా లక్ష్మి పెద్దమ్మతల్లి మడెలయ్య ఎల్లమ్మ దేవాలయాల్లో దేవతామూర్తులకు పాలు, నెయ్యి జలంతో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నీల మొండయ్య వైస్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య యాదవ్ నీల కుమారస్వామి కుల పెద్దలు నీల కుమార్ మర్రి రవీందర్, నీల ఓదెలు, రాజయ్య నీల ఎల్లయ్య, కొమురయ్య కొలుపుల సదయ్య ,కంకల రాయమల్లు, కొమురయ్య ,రవీందర్ కోరె రాజు ,దాడ సమ్మయ్య గెల్లు సమ్మయ్య ముష్క ఐలయ్య తొట్ల మల్లయ్య డాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల గత ఏడాదిగా దళితుడని వివక్ష చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గం నుంచి ఎంపీగా గెలిచిన గడ్డం వంశీకృష్ణ పట్ల మొదటి నుంచి ప్రోటోకాల్ పాటించకుండా, ఎంపీకి ఎలాంటి అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించకుండా వివక్ష చూపుతున్నారన్నారని మండిపడ్డారు. ఇటీవల జరుగుతున్న కాలేశ్వరం సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ఎంపీ వంశీకృష్ణకు ఆహ్వానం లేకపోగా దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఎంపీ ఫోటో లేకపోవడం దళితులను కలచివేసిందన్నారు. గత వారం రోజులుగా ఎంపీకి మద్దతుగా, అధికారులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి అధికారులకు జ్ఞానోదయం కలగాలని కోరినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్య క్రమంలో దిశా కమిటీ మెంబర్ సయ్యద్ సజ్జాద్,దళిత సంఘాల నాయకులు బొంకూరు కైలాసం, కుక్క చంద్రమౌళి, అమర జ్యోతి, కాంగ్రెస్ నాయకులు బాలసాని సతీష్, ప్రశాంత్, బండారు సునీల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగపూర్ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 21 :** నూతనంగా ఏర్పాటయిన అన్ని గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మిస్తామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ మండలం నర్సింగపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇప్పటికే అనేక గ్రామపంచాయతీలకు కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఆ క్రమంలో నర్సింగపూర్ పంచాయతీ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) కింద 20 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనాలకు అన్నిహంగులు కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో సురేందర్, పంచాయతీరాజ్ ఏఈ ఎ.సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, పోలంపల్లి మాజీ సర్పంచ్ బుడిగె కొండయ్య, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, పెరుక రవీందర్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతి రెడ్డి, మామిడి అనిల్, రెడ్డి గాని రాజు, మెరుగు మోహన్, బి.సంపత్, చిరుతల యాదగిరి, కనకం మొండయ్య, యాదగిరితోపాటు పోలంపల్లి,నర్సింగపూర్ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# షేర్ అలీ బాబా దర్గా భూమిని అన్యాక్రాంతం కానివ్వను

**-మార్నింగ్ వాక్‌లో షేర్ అలిబాబా దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**
**-దర్గా వద్ద ఎల్ఈడి లైట్లు.. మినీ హైమాస్ట్ లైట్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే**



**చురకలు విలేఖరి తిమ్మాపూర్, మే 21 :** నగర శివారులోని కేబుల్ బ్రిడ్జి పక్కన, 8వ డివిజన్ అలుగునూర్ రెవెన్యూ పరిధిలోని హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గాభూమిని,ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని అక్రాంతం కానివ్వమని కబ్జాకు గురైన స్థలాన్ని సర్వే చేయించి దర్గా భూమిని తేల్చాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశించారు.దర్గా అభివృద్ధి కోసం ఎల్లవేళలా కమిటీకి అండగా ఉండి, శాయశక్తులా సహాయ సహకారాలను అందింస్థానని, దర్గా అభివృద్ధి కోసం నిధులను కేటాయిస్థానని, మానకొండూర్ ఎమ్మెల్యే అన్నారు. బుధవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గాను ఎమ్మెల్యే సత్యనారాయణ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీతో కలిసి అన్యాక్రాంతానికి గురైన దర్గా భూమిని ఎమ్మెల్యే పరిశీలించారు. రెవెన్యూ లెక్కల ప్రకారం దర్గా భూమి ఎంత ఉందో తేల్చాలని తిమ్మాపూర్ తహసిల్దార్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని ఆదేశించారు.దర్గా భూమి అయిన ఆలయ భూములైన ఎట్టి పరిస్థితుల్లోనూ మానకొండూరు నియోజకవర్గంలో అన్యాక్రాంతం కాకుండా కబ్జాలకు గురికాకుండా చూసే బాధ్యత తనపై ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతానికి గురైన దర్గా భూమిని దర్గాకే చెందేట్లు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. సుడా నిధులతో దర్గా ఆవరణలో మినీ హైమాస్ట్ లైట్లు కేబుల్ బ్రిడ్జ్ నుంచి దర్గా వరకు లైట్లు అమర్చేందుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే లైట్లను అమర్చేలా చొరవ తీసుకోవాలని చెప్పారు. అన్ని అక్రాంతానికి గురైన భూమిని సర్వే చేయించి అందులో ధర్మశాలలు నిర్మించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. మొట్టమొదటిసారి దర్గాకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్ అలీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో షేర్ అలీ బాబా దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి నదీముద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండి.ఇర్ఫాన్ మొహియుద్దీన్,ఆయుబ్ ఖాన్, జాయింట్ సెక్రటరీలు మీర్జా యూసుఫ్ బేగ్,ఎండి.సలీం,కోశాధికారి అలీ, అడ్వైజర్లు మౌలానా అలీముద్దీన్ నిజామి, లయిఖ్ ఎంఏ సలాం, సభ్యులు ఫహీం, ముసా తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, మే 21 :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంతోపాటు నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 15లక్షల రూపాయల సుడా న్నిధులతో త్వరలో ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి నగర మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పయ్ హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌస్ పెయిడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని, ఆనాడు ఎల్టిటి తీవ్రవాదుల బెల్టు బాంబుకు బలై ప్రాణాలు వదిలిన రాజీవ్ గాంధీ గారిని వారి కుటుంబ త్యాగాలను ప్రతి పౌరుడు నేటికీ స్మరించుకుంటున్నారని, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు 15 లక్షల రూపాయల సుడా నిధులతో త్వరలో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచన చేయడం అభినందనీయమని, రాజీవ్ గాంధీ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని, నేడు దేశంలో మతం పేరుతో కొన్ని పార్టీలు చేస్తున్న రాజకీయాల వల్ల దేశంలో అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని ఇటీవల కాశ్మీర్లో తీవ్రవాదుల తూటాలతో అమాయకులు ప్రాణాలు కోల్పోవడమే ఇందుకు నిదర్శనమని, ఇలాంటి మత తత్వ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం నాటి కాంగ్రెస్ నాయకులు నగేష్ ముదిరాజ్ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని,కానీ కాలానుగుణంగా దెబ్బతిన్న ఆ విగ్రహ స్థానంలో కొత్తగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించి త్వరలో నే జిల్లా మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచన మేరకు పెద్ద ఎత్తున రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని ఇందుకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నా యని అన్నారు.అనంతరం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణి నాయక్,కోర్వి అరుణ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి రాజీవ్ గాంధీ సేవలను కొనియాడినారు.ఈ కార్యక్రమాలలో ఆరేపల్లి మోహన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గడ్డం విలాస్ రెడ్డి పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్ వెన్న రాజమల్లయ్య నిహాల్ అహ్మద్ ఎండి అజీమ్ కామరెడ్డి రామ్ రెడ్డి కలువల రాంచందర్ వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ అహమ్మద్ అలీ కుర్ర పోచయ్య ఆకుల నరసయ్య మామిడి సత్యనారాయణ రెడ్డి మహమ్మద్ చాంద్ ఆనంద్ కుమార్ కుంబాల రాజకుమార్ జీడి రమేష్ ములకల కవిత యోనా వెన్నం రజిత రెడ్డి జ్యోతి రెడ్డి వాసాల రవీందర్ హస్తపురం తిరుమల ముస్తాక్ జొన్నల రమేష్ ఎలగందుల మల్లేశం మేతరి శ్రీనివాస్ బత్తిని చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షపరులకు కోలేటి కుటుంబం అన్నదానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :**కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి నాగభూషణం కుటుంబ సభ్యులు బుధవారం హనుమాన్ దీక్షపరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలపల్లి గ్రామంలో గల శ్రీ పర్వతాల మల్లన్న స్వామి దేవాలయంలో కమాన్ పూర్ హనుమాన్ దీక్ష స్వాములకు కమాన్ పూర్ గ్రామానికి చెందిన కోలేటి నాగ భూషణం, కోలేటి అంజన్న ,కోలేటి మారుతి, కోలేటి వేణు ,కుటుంబ సభ్యులు హనుమాన్ స్వాములకు జూలపల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో అన్నదానం చేయడం జరిగినది. వారికి వారి కుటుంబ సభ్యులకు హనుమాన్ దీక్ష స్వాముల పక్షాన హనుమాన్ సేవా సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.హనుమాన్ దీక్ష పరులకు అన్నదానం కార్యక్రమం చేయడం మహా పుణ్యం అని వారి పేర్కొన్నారు.

## గైరుహాజరు లేకుండా విధులు నిర్వహించాలి

**-ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :** సింగరేణి సంస్థ జిఎం కార్యలయం నందు కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన / మెడికల్ ఇన్వలిడేషన్ అయినటువంటి 18 మంది మాజీ ఉద్యోగుల వారసులకు బుధవారం ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య నియామక ప(తాలు అందజేశారు. ఉద్యోగ నియామక ప(తాల అందుకున్న వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది.గైరుహాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో, భూగర్బ గనులలో అన్నిరకాల వృత్తులను నేర్చుకొని సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయలనీ, వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం & ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజీఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజీఎం ఐఇ మురళీకృష్ణ, డివైపిఎం వంశీధర్, నాయకులు అన్నారావ్ మరియు మాజీ ఉద్యోగుల వారసులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు బియ్యం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :** కమాన్ పూర్ మండలంలోని పలు కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ద్వారా బుధవారం బియ్యాన్ని అందజేశారు.కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్లోని పేద కుటుంబానికి చెందిన ఇరుగురాల బాణయ్య కూతురు వివాహానికి అలాగే నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని బొడ్డుపల్లి సతీష్-రాజ్యలక్ష్మి కూతురు వివాహానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్ పూర్ మండల మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారాఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, కుక్క ప్రసాద్,గుంజపడుగు నవీన్,దండె తిరుపతి,చెన్నోజుచంద్రశేఖర్‌తోపాటు నర్సింగం, ఓదెలు, లక్ష్మయ్య, పర్వతాలు, ఎంకటి, నడిగొట్టు సంపత్, సురేష్, పోట్ల సది, శంకర్, పంతకాని రవి, మేదరి రమేష్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీజీ ఆర్‌జెసిలో విద్యార్థుల ప్రతిభ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 21 :** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నీ విద్యార్థులు టిజిఆర్జెసి లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించారు.ఈ నెలలో 10 వ తారీఖు న జరిగిన టీజీ ఆర్ జె సి 2025-26 ప్రవేశ పోటీ పరీక్ష లో కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాదించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగింది. ఇందులో వైద్య శ్రీవరుణ్ 76 వ ర్యాంక్ ,కుమ్మం హర్ష వర్ధన్ 137 వ ర్యాంక్, పెనగొండ హార్థిక్ 1703 వ ర్యాంక్ ,తాళ్ళ ఆదిత్య 6220 వ ర్యాంక్ సాధించడం జరిగింది. ర్యాంకు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# రాజశేఖర్ విశిష్ట సేవలకు గుర్తింపు పదోన్నతి

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 21 :** స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కార్యదర్శి గా పదోన్నతి పై కామారెడ్డి బదిలీపై వెళుతున్న తన్నీరు రాజశేఖర్ రైతులకు విశిష్ట సేవలు అందించారని జిల్లా మార్కెటింగ్ అధికారి డి.ప్రకాష్ అన్నారు.బుధవారం జగిత్యాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో స్పెషల్ గ్రేడ్ మార్కెట్ సెక్రటరీ గా పదోన్నతి పై వెళుతున్న తన్నీరు రాజశేఖర్‌కు ఆత్మీయ పదోన్నతి బదిలీ వీడ్కోలు సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లా మార్కెట్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ అధికారుల, ఉద్యోగుల



విశిష్ట సేవలకు గుర్తింపు ఉంటుంద న్నారు.సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్‌లో రైతుల ధాన్యానికి మద్దతు ధర ఇప్పించి వారి అభిమానానికి రాజశేఖర్ పాత్రుడయ్యాడని, అలాగే టీ ఎన్జీఓల జగిత్యాల యూనిట్ అధ్యక్షుడుగా పనిచేస్తు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజ శేఖర్ కృషి చేశారని కొనియాడారు.జిల్లా మార్కెట్ పెన్షనర్ల అధ్యక్షుడు గౌరిశెట్టి విశ్వనాథం మాట్లాడుతూ రాజ శేఖర్ వృత్తిపట్ల నిబద్ధత కలిగిన అధికారి అని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ అసిస్టెంట్ సెక్రెటరీ పి.రమణ, రైస్ మిల్లర్ల నేతలు గోలి రమేష్,కొండ లక్ష్మణ్,బట్టు ప్రవీణ్,వివిధ మార్కెట్ల సెక్రటరీలు ప్రశాంత్,వరలక్ష్మి, సురేం దర్,ఇంద్రసేన్ రెడ్డి,సాయిలు, చంద్ర శేఖర్,మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాల నాయకుడు రాజీవ్ గాంధీ

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 21:** బడుగు బలహీన వర్గాల నాయకుడు రాజీవ్ గాంధీ అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు, నవ భారత నిర్మాణ సృష్టికర్త దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్‌గాంధీ అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం,అట్టడుగు వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారనీ,దేశ ప్రజల గుండెల్లో నిత్యం సజీవుడుగా రాజీవ్ గాంధీ నిలిచి ఉంటారని,అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని, దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగా నర్సింహు లు, నాయకులు చిలుముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్,రాందేని మోగిలి, నేదునూరి శ్రీధర్, వంకుడొతు విజయ్, రఫియోద్దీన్,దాసరి పురుషోత్తం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి.. నిరంతరం కృషి...

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు విలేకరి, రాయికల్, మే 21:** రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తాను నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల నిధులతో నిర్మించనున్న పల్లె దవాఖానా నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.రామోజీ పెట్ గ్రామంలో ఎస్సీ



సబ్ ప్లాన్ నిధులు రూ.15 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 11 కోట్ల వరకు మంజూరు కాగా ప్రతి గ్రామంలో 10 లక్షలకు తగ్గకుండా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అన్నారు. రామాజీపేటకు వీరాపూర్ రోడ్డు, కుమ్మరిపల్లి రోడ్డు పూర్తి చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కొత్త పాత అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్, ఎంపీడీవో చిరంజీవి,ఇంచార్జీ ఎమ్మార్వో గణేష్,ఏఈ రాజమల్లయ్య,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, బెజ్జంకి రమాదేవి మోహన్,నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి,గన్నె రాజిరెడ్డి, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్,గంగారెడ్డి,మల్లారెడ్డి,సూర విజయ్,శంకర్,గంగాధర్,సత్తయ్య,శేఖర్, రాజగోపాల్, గంగరాజం,నర్సయ్య, డా.సతీష్,రవీందర్,నాయకులు,అధికారు లు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళ్లు

**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 21 :**

వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అంబెడ్కర్ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా



దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గుండాటీ సందీప్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంధ్ర శ్రీకాంత్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి రమేష్,ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,సప్ప లింగయ్య,గుమ్ముల వెంకటేష్, బోడకుంటి రాజయ్య,కూస లక్ష్మణ్, గోపతి నరేష్,దావుల శశి,సింగతి శ్రీను,మన్నె సురేష్, బిడారి భూమయ్య, పర్వతి సాయి,ముచర్ల కొమురయ్య, తాటికొండ వెంకట్రావ్, కుశనపెల్లి దుర్గయ్య,నేరెళ్ళ బుచ్చయ్య,రామిళ్ళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,మే 21 :** నేడు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో నవ భారత నిర్మాత, భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకు లు మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు,పరిపాలనలో సంస్కర ణలు తెచ్చిన నాయకులని,దేశ సౌభ్రాదృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, నిరుద్యోగ యువతకు యువ వికాసం,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,మహిళల కు ఉచిత బస్సు సర్వీసు,రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,మొగిలి రాజేందర్,గోపిడి నరేశ్,కోరే రాజ్ కుమార్,గోండు గణేష్ సింగ్,మనీ,రోహిత్ భవాని శంకర్,హర్ష,అబు బకర్,మహి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల అథ్లెటిక్స్ పోటీలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 21 :** మెట్ పల్లిలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మెట్ పల్లి మినీ స్టేడియంలో చిన్నారి విద్యార్థుల అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"క్రీడలు శారీరకంగా, మానసికంగా విద్యార్థులను దృఢంగా తయారు చేస్తాయి.స్నేహభావం పెంపొందించి, ఒత్తిడి తగ్గిస్తాయి. ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి" అని సూచించారు.

## సంజయన్న టీం జెర్సీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మే 21 :** రాయికల్ పట్టణంలో జరుగుతున్న జగిత్యాల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయన్న టీం ఫ్రాంచైజీ ఓనర్ బి ఆర్ ఎస్ రేగుంట గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన టీం సంజయన్న జెర్సీలను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రేగుంట క్రీడాకారులకు మద్దతుగా తన పేరు మీద ఫ్రాంచైజీని తీసుకుని క్రీడాకారులకు అండగా నిలిచిన బి.ఆర్.ఎస్ రేగుంట గ్రామ శాఖ నాయకులను అభినందించారు.అనంతరం కల్వకుంట్ల సంజయన్న టీం సభ్యులకు నైపుణ్యంతో ఆడి విజయం సాధించాలని కోరి క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ రేగుంట నాయకులు.. మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య,గనవేని మల్లేష్ యాదవ్,రాజోజి సాయిరామ్ చారి, ఎండీ భషీర్,కుక్కుదూగు అశోక్,బొల్లారపు వినోద్, టీం సభ్యులు నల్ల వినోద్ ఏలేటి శేఖర్, ఎండీ ముస్తఫా, ఎనగందుల నవీన్,మామిడి నరేందర్ మోతె రామరాజు, మాట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కర స్నానం ఆచరించిన భూపాలపల్లి కలెక్టర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కర ఘాట్)మే 21 :** భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఉదయం తన కుటుంబసభ్యులతో కలిసి గోదావరిలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం వ కాళేశ్వరం లోని ప్రసిద్ధ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూ పుష్కర స్నానాలు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుంటున్నారని తెలిపారు. పుష్కరాలు భక్తి,శ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తున్నాయని,భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయడం వల్ల ఆధ్యాత్మికంగా శుభఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ నియమ నిష్టలతో, శాస్త్రోక్తంగా పుష్కర స్నానాలు చేయాలని,పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయ అధికారులు కలెక్టర్ కుటుంబానికి పూర్ణ సేవలు అందించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, పుష్కరాలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని తదనుగుణంగా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భక్తులు వాహనాల్లో అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనంగా పార్కింగ్ స్థలాలను కూడా గుర్తించనున్నట్లు తెలిపారు.

# కరీంనగర్ భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 21 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం నాడు కరీంనగర్ కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును, బాధితులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి,వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రంలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ,లైంగిక వేధింపులకు గురైన మహిళలు,అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు,ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ,ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించడంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తోందని, లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ శ్రీలత, ఎస్సై అనూష తదితర సభ్యులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్ గాంధీదే



**చురకలు విలేకరి, రాయికల్, మే 21 :** ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు . ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు,ఆధునిక భరతవనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, షాకీర్,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,షంషీర్, వాసం దిలీప్,తలారి రాజేష్,కడకుంట్ల నరేష్,హరీష్ రావు,పొన్నం శ్రీకాంత్,రాకేష్ నాయక్,మసూద్, బొమ్మకంటి నవీన్,అశోక్,సాగర్,సంతోష్,రాజేష్, ఆకుల రాజేందర్,మండ రమేష్,నరసింహారెడ్డి, కుంట గంగారెడ్డి,గుండేటి ఆనందం,శివ,రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 21:** ధర్మపురి పట్టణ కేంద్రంలోని కెడిసిఎంఎస్ పాయింట్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ జీలుగ విత్తనాలను వాడి భూసారం పెంపొందించుకుని అధిక దిగుబడులు సాధించాలని తెలపారు. ప్రభుత్వం 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాలను రైతులకు అందించడం జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ నేటి నుండి మండలంలో జీలుగ విత్తనాలను పంపిణీ కొనసాగుతుందని ధర్మపురి మండలంలో ధర్మపురి,జైన, తిమ్మాపూర్ సహకార సంఘాల లో ధర్మపురి డీసీఎంఎస్ లలో ప్రస్తుతం జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టదార్ పాస్బుక్, ఆధార్ కార్డు జీరాక్స్ తప్పనిసరిగా తీసుకెళ్ళాలని తెలిపారు. ఒక బస్తా (30కిలోలు) రూ.2138 (50 శాతం రాయితీపై) రెండున్నర ఎకరాలకు ఒక బస్తా చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, జగిత్యాల ఏడిఏ తిరుపతి నాయక్, మార్కెట్ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, ఏఈఓ అజయ్ కెడిసిఎంఎస్ ఇన్చార్జి సాయి మరియు మండల రైతులు పాల్గొన్నారు.

# దారులన్నీ కొండగట్టుకే...

**-నలు దిక్కుల నుండి తరలివస్తున్న అంజన్న మాలదారులు**

**-కొండగట్టులో నేడు హనుమాన్ పెద్ద జయంతి**

**-దీక్షాపరుల రాకకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్న అధికార గణం**

**-పోలీసుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మే 21 :** నలు దిక్కుల రోడ్లన్నీ ఇప్పుడు కొండగట్టు అంజనేయ స్వామి క్షేత్రం వైపే సాగుతున్నాయి. జై శ్రీరాం... పవన సుత హనుమాన్ వస్తున్నాం... నీ చెంతకు వస్తున్నాం... అంటూ ఆంజనేయ స్వామి మాలదారులు అంజన్నను మదినిండా నింపుకొని రెట్టించిన ఉత్సాహంతో మాల విరమణకు కొండగట్టుకు తరలివస్తున్నారు. పెద్ద హన్మాన్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర నలు మూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన ఆంజనేయ స్వామి దీక్షాపరుల చూపంతా ఇప్పుడు కొండగట్టుపైనే.. వారి గమ్యం కొండగట్టు అంజన్న క్షేత్రమే. వివిధ ప్రాంతాల నుండి కొండగట్టుకు తరలివస్తున్న దీక్షాధారులకు అనుగుణంగా ఆలయ అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్లు పెద్ద జయంతి వేడుకలపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఉత్సవాలు గతం కంటే అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. భక్తులకు కావాల్సిన తాగు నీటి వసతి, పారిశుద్య నిర్వహణ ఈ మారు చాలా చక్కగా సమకూర్చినట్లు భక్తులుసంబురాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**నేడు పెద్ద జయంతి...**

వైశాఖ బహుళ శుద్ధ దశమి అయిన నేడు కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతిని వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సకల ఏర్పాట్లు చేశారు. కొండగట్టులో ఆంజనేయ స్వామికి చైత్రమాసంలో చిన్న జయంతి. వైశాఖ మాసంలో పెద్ద జయంతిలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. చైత్రమాసంలో వచ్చే పౌర్ణమి రోజున కొండగట్టు అంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి చిన్న జయంతి. వైశాఖ మాసంలో బహుళ శుద్ధ దశమి రోజున పెద్ద ఆయంతులను పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తారు. చిన్న జయంతికి ప్రత్యేకంగా ఎలాంటి పూణాధి కార్యక్రమాలు నిర్వహించకున్నప్పటికీ లక్షలాది మంది దీక్షాపరులు తరలివచ్చి ఆంజనేయ స్వామి సన్నిధిలో మాల విరమణ చేయడం, మాలధారణ చేస్తారు. కొండగట్టులో పెద్ద జయంతికి మాత్రం పెద్ద ఎత్తన పూజలు, హెూమాలు నిర్వహిస్తారు. ఆలయ యాగశాలలో త్రికుండా త్మక త్రైయాహ్నిక యజ్ఞాన్ని మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. జయంతి అయిన దశమి అయిన నేడు ఆలయంలో స్వామి వారి మూల విరాట్టుకు, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజాధికార్యక్రమాలు ఆచరింపచేసి యాగశాలలో త్రికుండాత్మక త్రైయాహ్నిక యజ్ఞాన్ని పూర్తి చేసిన అనంతరం స్వామి వారికి బారసాల నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసి పూర్ణాహుతితో ఉత్సవాలను ముగిస్తారు.

**తరలివస్తున్న దీక్షాపరులు...**

పెద్ద జయంతి వేడుకలు మూడు రోజుల ఉత్సవాలు అయినప్పటికీ మొదటి రెండు రోజుల పాటు దీక్షాపరుల రాక స్వల్పంగానే ఉంది. జయంతి రోజు మాత్రం దీక్షాపరులు ఉప్పెనలా తరలివస్తారు. రెండో రోజు అర్ధరాత్రి 12 తర్వాత దీక్షలను విరమించేందుకు దీక్షాపరులు మాల విరమణకు ఒక్కసారిగా క్యూకడతారు. జయంతి రోజున మాల విరమణ చేయాలనే సెంటిమెంట్తో కొండగట్టుకు తరలివచ్చే దీక్షాపరులు గుట్ట కింద, గుట్ట పైన ఆలయ పరిసరాలకు చేరుకుంటున్నారు.

**రెండో రోజు యాగశాలలో ప్రత్యేక పూజలు**

ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఆలయంలో ఆంజనేయ స్వామి మూల విరాట్టుకు ఆలయ అర్చకులు అభిషేకాలు నిర్వహించి నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం యాగశాలలో అగ్నిప్రతిష్ట చేసి ఋుత్వికుల అద్వర్యంలో త్రికుండా త్మక యజ్ఞాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. జయంతికి ఆలయ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేశారు. జయంతికి తరలివచ్చే భక్తులు. దీక్షాపరుల కోసం పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

**వర్షానికి కూలిన టెంట్లు.......**

మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి దీక్షాపరులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షానికి భక్తులు తడిసి ముద్దయ్యారు. వాహన పూలల స్థలం నుండి వై జంక్షన్ వరకు వేసిన టెంట్లు వర్షానికి కూలిపోయాయి.